# వ్యాపార, సేవా ప్రపంచానికి కేంద్ర బిందువు వినియోగదారుడే !

## (24 డిసెంబర్ "జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం" సందర్భంగా)

ప్రపంచంలో నేడే జన్మించిన శిశువు నుంచి పండు ముసలి వరకు ప్రతి ఒక్కరు వినియోగదారుడే. వినియోగదారుడే వ్యాపారానికి కేంద్ర బిందువు. నేటి డిజిటల్ యుగంలో ఈ-వ్యాపారాలు పెరుగుతున్న వేళ వినియోగదారులు అప్రమత్తంగా ఉండవల్సిన అగత్యం ఏర్పడింది. ఒక వస్తువును కొన్నపుడు లేదా అమ్మినపుడు సరైన న్యాయం పొందడం కనీస అవసరం. 1960ల నుంచే వినియోగదారుల చైతన్య ఉద్యమాలు ప్రారంభం కావడం, దినదినం తీవ్ర రూపం దాల్చడం, వినియోగదారుల మండలి/ఫోరంలు ఏర్పడడం, వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టాలు రావడం గమనిస్తున్నాం.

### చట్టం కల్పించిన వినియోగదారుల హక్కులు:

వినియోగదారులకు చట్టం కొన్ని నిర్దిష్టమైన హక్కులను కల్పించింది. సంరక్షణ హక్కు (రైట్ టు సేఫ్టీ), సమాచార హక్కు (రైట్ టు ఇన్ఫర్మేషన్), ఎంపిక హక్కు(రైట్ ఛూజ్), వివరణ పొందే హక్కు(రైట్ టు బి హర్డ్), పిర్యాదుల పరిష్కార హక్కు(రైట్ టు సీక్ రిడ్రెస్సల్), వినియోగదారుల విద్య హక్కు(రైట్ టు కన్స్యూమర్ ఎడ్యుకేషన్) అనబడే ఆరు హక్కులను భారత వినియోగదారుల పరిరక్షణ చట్టం, 1986 కల్పించడం హర్షదాయకం. వినియోగదారులకు సంబంధించిన అతి ముఖ్యమైన ఈ చట్టం 24 డిసెంబర్ 1986న పార్లమెంట్ ద్వారా చేయబడిన సందర్భాన్ని పురస్కరించుకొని ప్రతి ఏట 24 డిసెంబర్‌న దేశవ్యాప్తంగా "జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం (నేషనల్ కన్స్యూమర్ రైట్స్ డే)" పాటించుట ఆనవాయితీగా మారింది.

### వినియోగదారుల చైతన్య ఉద్యమాలు:

వినియోగదారుల దోపిడీ, స్వార్థపరమైన వ్యాపారుల అనైతిక విక్రయ పద్ధతులు, వినియోగదారుల అభిరుచులను తమకు అనుకూలంగా మార్చుకోవడం, మోసపోయిన వినియోగదారులకు తిరిగి న్యాయం అందించడం, జరిగిన నష్టానికి/అసౌకర్యానికి పరిహారం పొందడం, అనారోగ్యకర వ్యాపార పద్ధతులను అరికట్టడం, అవసరమైనపుడు వినియోగదారుల ఫోరం/మండలిని ఆశ్రయించడం లాంటి వెసులుబాట్లను వినియోగదారులకు చట్టం కల్పించడం ముదావహం. జాతీయ వినియోగదారుల హక్కుల దినం వేదికగా పలు ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు విద్యాలయాలు, పౌర సమాజంలో వినియోగదారుల హక్కుల పట్ల కార్యశాలలు/సెమినార్లు/అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు.

### వినియోగదారులు పరిహారం లేదా న్యాయం పొందే వేదికలు:

వినియోగదారుల హక్కులకు భంగం కలిగినపుడు మూడు అంచెల వ్యవస్థ కలిగిన పరిహార మార్గాలను చట్టం కల్పించింది. పరిహార విలువ ఒక కోటి రూపాయల లోపు ఉన్నపుడు జిల్లా స్థాయి వినియోగదారుల వివాదాల పరిహార కమిషన్‌కు పిర్యాదు చేయడం, రూ: 1 నుంచి రూ: 10 కోట్ల వరకు రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిహార కమిషన్‌కు, రూ: 10 కోట్లు దాటితే జాతీయ వినియోగదారుల వివాదాల పరిహార కమిషన్‌కు పిర్యాదులు చేసి ఉచితంగా న్యాయం పొందవచ్చు. వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం, 1986 తర్వాత కొన్ని సవరణలతో మరో వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం, 2019ని తీసుకురావడంతో వినియోగదారుడికి న్యాయం జరగడానికి చట్టమే ఒక పదునైన ఆయుధంగా అందించడం జరిగింది. ఐరాస కూడా ప్రతి ఏట 15 మార్చిన "ప్రపంచ వినియోగదారుల హక్కుల దినం" పాటించుట కొనసాగుతున్న విషయం మనకు తెలుసు.

ప్రతి పౌరుడు ఒక వినియోగదారుడిగా తమ హక్కులను తెలుసుకొని, మోసపోకుండా, న్యాయబద్ధమైన సేవలను పొందడానికి అవసరమైన కనీస వినియోగదారుల అవగాహనను కలిగి ఉండాలి. మనల్ని మనమే చట్టం ద్వారా రక్షణ పొందుతూ అనైతిక వ్యాపార పోకడలకు అడ్డుకట్ట వేయాలి. వినియోగదారుల చైతన్య ఉద్యమాల ద్వారా సామాన్య జనాలకు వినియోగదారుల హక్కుల గూర్చి అవగాహన కల్పించాలి. వినియోగదారుడిని మన చట్టాలు శక్తివంతం చేసాయని, వాటి నీడన సురక్షితంగా జీవనయానం సాగించాలని కోరుకుందాం. అడుగడుగున అప్రమత్తతతో ఉందాం. నైతికత గీత దాటిన వ్యాపారవేత్తలకు లేదా కంపెనీలకు లేదా సేవలకు చట్ట తీవ్రతను పరిచయం చేద్దాం.

- డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# నైపుణ్యం కలిగిన ప్రతిభావంతులకు ప్రపంచంలో ఉన్న డిమాండును తీర్చేందుకు భారత్ సర్వసన్నద్ధంగా ఉంది: ప్రధాని

న్యూఢిల్లీ, డిసెంబర్ 23:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు కువైట్ నగరంలో షేక్ సాద్ అల్-అబ్దుల్లా ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన ఒక ప్రత్యేక కార్యక్రమం 'హలా మోదీ'లో పెద్ద సంఖ్యలో పాల్గొన్న భారతీయ సముదాయాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి కువైట్‌లోని విభిన్న వర్గాలకు చెందిన భారత జాతీయులు హాజరయ్యారు.

ప్రధానికి అసాధారణ ప్రేమాభిమానాలతోనూ, ఉత్సాహంతోనూ సముదాయ సభ్యులు స్వాగతం పలికారు. సభికులను ఉద్దేశించి ప్రధాని ప్రసంగిస్తూ, భారత్-కువైట్ సంబంధాలను భారతీయ సముదాయం సుసంపన్నం చేసిందన్నారు. రెండు దేశాల మధ్య సంబంధాలను పెంచడంలో భారతీయ సముదాయం కీలక పాత్రను పోషిస్తోందని ఆయన అన్నారు. కువైట్ అమీరు తనకు వినయపూర్వక ఆహ్వానాన్ని అందించినందుకు ఆయనకు ప్రధాని ధన్యవాదాలు తెలియజేస్తూ, 43 సంవత్సరాల తరువాత ఒక భారతీయ ప్రధాని యుగాలనాటి మైత్రిని మరింత బలపరచడానికి కువైట్‌లో పర్యటిస్తున్నారన్నారు.

కువైట్ అభివృద్ధికి భారతీయ సముదాయం కష్టపడి పనిచేస్తున్నారు, అనేక విజయాలను సాధిస్తూ, వారి తోడ్పాటును అందిస్తున్నారంటూ ప్రధాని ప్రశంసలు కురిపించారు. వీటికి స్థానిక ప్రభుత్వమూ, సమాజమూ విస్తృత స్థాయిలో గుర్తింపునిచ్చాయని ఆయన అన్నారు. భారతీయ సముదాయం సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొన్నందుకు కువైట్ నాయకత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

కువైట్‌లోనూ, గల్ఫ్‌లో ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న భారతీయ కార్మికులకు మద్దతును అందించడానికి భారత్ దృఢ నిబద్ధతను ప్రధాని వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం చేపట్టిన ఈ-మైగ్రేట్ పోర్టల్, తదితర టెక్నాలజీ-ఆధారిత కార్యక్రమాలను గురించి వివరించారు.

భారత్ అనుసరిస్తున్న "విశ్వబంధు" (ప్రపంచానికి మిత్రుడు) దృక్పథాన్ని గురించి ప్రధానమంత్రి ప్రస్తావించారు. భారత్ సాధిస్తున్న సత్వర ప్రగతినీ, మార్పులనూ, ప్రత్యేకించి టెక్నాలజీ, మౌలిక సదుపాయాల కల్పన, నిరంతర సుస్థిరత్వ సాధన వంటి రంగాల్లో సాధించిన పురోగతిని ఆయన వివరంగా తెలియజేశారు.

భారత్ ప్రపంచంలో అయిదో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపొందడంతోపాటు, ఫిన్‌టెక్ రంగంలో ప్రపంచంలో అగ్రగామి దేశంగా, అంకుర సంస్థల(స్టార్ట్-అప్) రంగంలో ప్రపంచంలో మూడో అతి పెద్ద శక్తిగా ఉందని, ప్రపంచమంతటా అన్నింటికన్నా డిజిటల్ మాధ్యమంతో ముడిపడ్డ సమాజాల్లో ఒకటిగా పేరుతెచ్చుకొందని ఆయన తెలిపారు. అందరికీ ఆర్థిక సేవలను అందరి అందుబాటులోకీ తీసుకుపోవడం, అభివృద్ధి సాధన ప్రక్రియలో మహిళలకు నాయకత్వ బాధ్యతలను అప్పగిస్తూ ఉండడం, వృద్ధి ఫలాలు సమాజంలో అన్ని వర్గాలవారికీ అందేటట్టు చూడడం వంటి విజయాలను ఆయన ఒక్కటొక్కటిగా ప్రధానంగా చెప్పారు. 'వికసిత్ భారత్', 'న్యూ కువైట్' అనే రెండు దేశాల ఉమ్మడి ఆకాంక్షలను గురించి ప్రస్తావిస్తూ, కలిసి పనిచేయడానికి భారత్‌కు, కువైట్‌కు చాలా అవకాశాలున్నాయని స్పష్టంచేశారు. భారతకున్న నైపుణ్య సామర్థ్యాలు, నవకల్పన ఇరు దేశాల మధ్య కొత్త భాగస్వామ్యాలను ఇప్పటికన్నా మరింత పెంచగలవని ఆయన అన్నారు.

భారతదేశంలో 2025 జనవరిలో నిర్వహించనున్న ప్రవాసీ భారతీయుల దినోత్సవంలోనూ, మహా కుంభ్‌లోనూ పాల్గొనాల్సిందిగా ప్రవాసీ సముదాయం సభ్యులను ప్రధాని ఆహ్వానించారు.

# కువైట్‌లో కార్మికుల శిబిరాన్ని సందర్శించిన ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, డిసెంబర్ 23:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ కువైట్‌లో పర్యటిస్తున్న సందర్భంగా తన మొదటి కార్యక్రమంలో భాగంగా అక్కడ మినా అబ్దుల్లా ప్రాంతంలో ఉన్న ఒక కార్మికుల శిబిరానికి వెళ్లారు. అక్కడ దాదాపు 1500 మంది భారతీయ కార్మికులు పనిచేస్తున్నారు. ప్రధాని భారతదేశంలో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికులను కలుసుకొని వారితో మాట్లాడి, వారి క్షేమ సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు.

ప్రధాని కార్మికుల శిబిరానికి వెళ్లడం విదేశాల్లో పనిచేసే భారతీయ కార్మికుల సంక్షేమానికి ఆయన ఇస్తున్న ప్రాధాన్యాన్ని చెప్పకనే చెబుతోంది. గత కొన్నేళ్లలో, ప్రభుత్వం విదేశాల్లో భారతీయ కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ-మైగ్రేట్ (ఇ-ఓతిణతీజీబివ) పోర్టల్, ఎంఏడీఏడీ (ఓంఆంఅ..'మదద్') పోర్టల్‌లను రూపొందించడం, ప్రవాసీ భారతీయ బీమా యోజనలో మెరుగైన మార్పు చేర్పులను చేయడం వంటి అనేక టెక్నాలజీ ఆధారిత కార్యక్రమాలను చేపట్టింది.

# రోడ్డు నాణ్యతను స్వయంగా పరిశీలించిన పవన్ కల్యాణ్..

**-క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తున్న పవన్ కల్యాణ్**
**-కృష్ణా జిల్లా కంకిపాడు మండలంలో పర్యటన**
**-గొడవర్రు గ్రామంలో నిర్మిస్తున్న బీటీ రోడ్డు పరిశీలన**

అమరావతి, డిసెంబర్ 23:ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో క్షేత్రస్థాయి పర్యటనలు జరుపుతున్నారు. ఇవాళ



ఆయన కృష్ణా జిల్లా కంకిపాడు మండలం గొడవర్రు గ్రామంలో పర్యటించారు. ఇక్కడ పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. పల్లె పండుగ కార్యక్రమంలో ఇచ్చిన మాట ప్రకారం గొడవర్రు గామం మీదుగా తోట్లవల్లూరు మండలం రొయ్యూరు గ్రామానికి నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. అధికారులను అడిగి పనులు జరుగుతున్న తీరును తెలుసుకున్నారు. అంతేకాదు, ఈ బీటీ రోడ్డు మూడు లేయర్ల నాణ్యతను స్వయంగా తనిఖీ చేశారు. అడుగు మేర రోడ్డును తవ్వి తీసిన శాంపిల్స్ ను పరీక్షించారు. అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు.

# కడప కార్పొరేషన్‌లో కుర్చీ ఫైట్

**-ఎమ్మెల్యేకు ఛైర్ వేయని సిబ్బంది**
**-నినాదాలు.. దూషణలు.. వ్యక్తిగతారోపణలు**
**-మేయర్ పై ఎమ్మెల్యే ఆగ్రహం**

అమరావతి, డిసెంబర్ 23:కడప నగర పాలక సంస్థ సర్వసభ్య సమావేశంలో మరోసారి గందరగోళం నెలకొంది. మేయర్ సురేష్ బాబు, కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి మధ్య కుర్చీ ఫైట్ సాగుతోంది. సోమవారం




కార్పొరేషన్ సమావేశంలో పోడియంపై మేయర్ సీటు పక్కన ఎమ్మెల్యే కు సీటు వేయకపోవడంతో టీడీపీ కార్పొరేటర్లు రచ్చ చేశారు. ఆందోళనకు దిగారు. మహిళల ఆత్మగౌరవం దెబ్బతీసేలా మేయర్ వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే మాధవి రెడ్డి ఆరోపించడంతో సమావేశంలో గందరగోళానికి దారితీసింది. ఎమ్మెల్యే పోడియంపై నిలబడి నిరసన తెలిపారు. ఆమెకు మద్దతుగా టీడీపీ కార్పొరేటర్లు, మేయర్ కు మద్దతుగా వైసీపీ కార్పొరేటర్లు పెద్దఎత్తున నినాదాలు చేశారు.

ఒకరి చేతిలోని మైకులు, అజెండా కాపీలను మరొకరు లాగేసుకునే ప్రయత్నం చేశారు. అజెండా కాపీలను చించివేశారు. ఈ క్రమంలో వైసీపీ ? టీడీపీ కార్పొరేటర్ల మధ్య వాగ్వివాదం జరిగింది. తోపులాట జరిగింది. మహిళా కార్పొరేటర్లు ఒకరిని ఒకరు తోసుకుంటూ ముందుకెళ్లే ప్రయత్నం చేశారు. దీంతో సమావేశం తీవ్ర ఉద్రేక్తతకు దారితీసింది. ఎమ్మెల్యేకు మద్దతుగా టీడీపీ కార్పొరేటర్లు ఆమె వెనుకే నిలబడి నినాదాలతో హోరెత్తించారు. మేయర్ సురేష్ పై వ్యక్తిగత ఆరోపణలకు దిగారు. దీంతో వైసీపీ కార్పొరేటర్లు మేయర్ సీటు వద్ద నేలపై కిందకూర్చుని నిరసనకు దిగారు. ఎమ్మెల్యే పై ఆరోపణలు చేస్తూనే సమావేశాన్ని కొనసాగించాలని పట్టుపట్టారు. దీంతో సమావేశం రచ్చ రచ్చగా మారింది. దాదాపు రెండుగంటలపాటు ఈ రచ్చ కొనసాగింది.

**సస్పెండ్ చేసిన తగ్గని టిడిపి కార్పొరేటర్లు..**

సమావేశాన్ని అడ్డుకుంటూ తీవ్ర గందరగోళానికి కారణమైన టిడిపి అనుబంధ కార్పోరేటర్ లను మేయర్ సురేష్ బాబు సస్పెండ్ చేశారు. వారు వెంటనే సమావేశం నుంచి బయటికి వెళ్లాలని ఆదేశించినా వారు ఖాతరు చేయలేదు. ఎమ్మెల్యే మాధవికి మద్దతుగా నినాదాలు చేస్తూ పోడియం పైనే ఆందోళనకు దిగారు. మరోవైపు వైసీపీ కార్పొరేటర్లు సమావేశం నిర్వహించాలని, అజెండాలోని అంశాలను చదవాలని పట్టుబడుతూ నినాదాలు చేశారు. ఈ నేపథ్యంలో సమావేశం ప్రారంభం కాకుండానే అదుపుతప్పి ఉద్రిక్త పరిస్థితికి దారితీసింది. కార్పొరేటర్లు ఒకరిపై ఒకరు పై చేయి సాధించాలని భావనతో మైకులు తీసుకొని పెద్ద ఎత్తున కేకలు వేస్తూ ఆరోపణలకి దిగారు.

ఈ క్రమంలో మరోసారి మేయర్ సురేష్ బాబు పోడియం పై ఉన్న వారందరినీ సమావేశం నుంచి బయటకు పంపాలని పోలీసులను కోరారు. పోలీసులు పోడియం వరకు చేరుకుని ఆందోళన చేస్తున్న కార్పొరేటర్ లను సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. అయినా పరిస్థితి అదుపులోకి రాలేదు. దీంతో చేసేది లేక మేయర్ సమావేశాన్ని వాయిదా వేసి బయటకు వెళ్లిపోయారు. ఆ తర్వాత ఎమ్మెల్యే మాధవి రెడ్డి, టిడిపి కార్పొరేటర్లు కూడా సమావేశం మందిరం నుంచి బయటకు వెళ్లడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది.

**కార్పొరేషన్ గేటు బయట ఆందోళన..**

గత సమావేశం అనుభవం దృష్ట్యా కార్పొరేషన్ కార్యాలయం బయట పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు కడప ఒకటో పట్టణ సీఐ రామకృష్ణ తెలిపారు. 30 పోలీసు యాక్టు అమలు చేశారు. కానీ టిడిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున కార్పొరేషన్ కార్యాలయం వద్దకు చేరుకుని ఎమ్మెల్యే మాధవి రెడ్డికి కూలంగా నినాదాలు చేశారు. ఈ క్రమంలో కాసేపు కార్పొరేషన్ గేటు వద్ద ఉద్రిక్తత కనిపించింది. అయితే పోలీస్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకొని ఆందోళన చేస్తున్న వారందరిని అక్కడ నుంచి పంపించివేసి పరిస్థితిని అదుపు చేశారు. కార్పొరేషన్ పరిసర ప్రాంతాల్లో మొత్తం 12 మంది సీఐలు, 20 మంది ఎస్సైలు, 50 మంది ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్లు, 100 మంది కాని స్టేబుళ్లతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని సీఐ పేర్కొన్నారు.

**మహిళ ప్రజా ప్రతినిధిని అవమానిస్తారా .. : ఎమ్మెల్యే మాధవి రెడ్డి**

మేయర్ సురేష్ బాబుకు మహిళలంటే చిన్నచూపు నెలకొందని కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి ఆరోపించారు. మహిళ ఎమ్మెల్యేను అని చూడకుండా తనకు కుర్చీ వేయకుండా నిలబెట్టారని మండిపడ్డారు. వైసీపీ పాలనలో కుడి, ఎడమ వైపు ఎమ్మెల్యేలను కూర్చోబెట్టుకున్నారు. ఇప్పుడు ఎమ్మెల్యేలను కూర్చోబెట్టకపోవడంలో ఆంటి అంటూ ఆమె ప్రశ్నించారు. మహిళను మేయర్ అవమానపరుస్తున్నారు. నన్ను అవమానిస్తే మీ నాయకుడు సంతోషపడవచ్చేమో. తన కుర్చీని లాగేస్తారని మేయర్ భయపడుతున్నట్లున్నారు. అందుకే మేయర్ కుర్చీలాట ఆడుతున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు.

# రణ్ ఉత్సవ్ సందర్భంగా రణ్ సహజ ధవళ సౌందర్యాన్నీ.. కచ్ అద్భుత సంస్కృతిని, ఆత్మీయ ఆతిథ్యాన్ని ఆస్వాదించాలి

న్యూఢిల్లీ, డిసెంబర్ 23:2025 మార్చి వరకు కొనసాగనున్న రణ్ ఉత్సవ్ ను అందరూ సందర్శించాలని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆహ్వానించారు. ఈ పర్వం మరపురాని అనుభూతిని కలిగిస్తుందని ప్రధానమంత్రి శ్రీ మోదీ హామీ ఇచ్చారు.

''కచ్ మీ అందరి కోసం ఎదురుచూస్తోంది! రండి, రణ్ ఉత్సవ్ సందర్భంగా సహజ ధవళ శోభితమైన రణ్ ను, కచ్ అద్భుతమైన సంస్కృతిని, ఆత్మీయ ఆతిథ్యాన్ని ఆస్వాదించండి. 2025 మార్చి వరకు జరిగే ఈ పండుగ మీకు, మీ కుటుంబానికి మరపురాని అనుభూతిని కలిగిస్తుంది" అని సామాజిక మాధ్యమం ఎక్స్ లో చేసిన ఓ పోస్టులో ఆయన పేర్కొన్నారు.

"కచ్ పరంపర, సంస్కృతి, వారసత్వాలకు ప్రతీక అయిన రణ్ ఉత్సవ్ ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా నచ్చుతుందనడంలో సందేహం లేదు. అద్భుతమైన హస్తకళల మార్కెట్ అయినా, సాంస్కృతిక కార్యక్రమాలైనా, ఆహార సంప్రదాయాలైనా.. ఇక్కడ మీరు మరపు రాని అనుభవాలను పొందుతారు. ఈ రణ్ ఉత్సవ్ కు మీరంతా ఒకసారి మీ కుటుంబ సమేతంగా రావాలని కోరుతున్నాను"

# రోజ్‌గార్ మేళాలో భాగంగా కేంద్ర ప్రభుత్వ విభాగాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 23:ఉద్యోగ నియామక ప్రక్రియలో ఖరారైన అభ్యర్థులకు నియామక పత్రాల్ని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ డిసెంబరు 23న ఉదయం సుమారు పదిన్నర గంటలకు వీడియో కాన్ఫరెన్సింగ్ మాధ్యమం ద్వారా పంపిణీ చేయనున్నారు. ఆయన 71,000కు పైగా నియామక లేఖల్ని పంపిణీ చేస్తారు. ఈ సందర్భంగా సభికులను ఉద్దేశించి ప్రధాని ప్రసంగిస్తారు.

ఉద్యోగకల్పనకు అత్యున్నత ప్రాధాన్యాన్నివ్వాలన్న ప్రధాని నిబద్ధతను సాకారం చేసే దిశలో రోజ్‌గార్ మేళా ఒక ముందడుగు. ఇది యువతకు దేశనిర్మాణంలో పాల్గొనే అవకాశాల్ని కల్పించడంతోపాటు స్వీయ సాధికారతకు తోడ్పడనుంది.

దేశమంతటా 45 చోట్ల రోజ్‌గార్ మేళాను నిర్వహించనున్నారు. కేంద్ర ప్రభుత్వ వివిధ మంత్రిత్వశాఖలు, విభాగాల్లో ఉద్యోగ నియామకాలు చోటుచేసుకోనున్నాయి. దేశవ్యాప్తంగా ఎంపికైన కొత్త ఉద్యోగులను హోం శాఖ, తపాలా విభాగం, ఉన్నత విద్య విభాగం, ఆరోగ్య-కుటుంబ సంక్షేమ శాఖ, ఆర్థిక సేవల విభాగం, సహా వివిధ మంత్రిత్వ శాఖల్లోనూ, విభాగాల్లోనూ చేర్చుకొంటారు.

# అంతరాష్ట్ర దొంగ అరెస్టు.. 31తులాల బంగారం స్వాధీనం..




కరీంనగర్, డిసెంబర్ 23: అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్టు చేసినట్లు జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ తెలిపారు. సోమవారం పట్టణంలోని సబ్ డివిజినల్ పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇటీవలే జరిగిన దొంగతనం కేసులో అంతరాష్ట్ర దొంగల ముఠా సభ్యులను పట్టుకోవడానికి టౌన్ ఇన్స్ పెక్టర్ వేణు గోపాల్ ఆధ్వర్యంలో బృందం ముమ్మరంగా గాలింపు చేపట్టిందన్నారు.

ముఠా సభ్యురాలు హత్గాడే కాంతను సోమవారం పట్టణంలోని టవర్ సర్కిల్ లో గల ఓ బంగారం దుకాణంలో అదుపులోకి తీసుకున్నామన్నారు. గత కొంతకాలంగా ఈ ముఠా సభ్యులు మంచిర్యాల లక్షిపేట, జగిత్యాల, సిరిసిల్ల, ఆర్మూర్, నిజామాబాద్ బస్టాండుల్లో నిఘా ఉంచి వచ్చి పోయే ప్రయాణికులపై దృష్టి పెట్టి వారి వద్ద ఉన్న విలువైన బంగారు ఆభరణాలను వారికి తెలియకుండా దొంగలిస్తున్నారని తెలిపారు.

జగిత్యాల ఓల్డ్ బస్టాండ్ లో ఇటీవలే ఓ మహిళపై నిఘా ఉంచి ఆమెకు తెలియకుండా ఆమె వద్ద ఉన్న బంగారు ఆభరణాలను దొంగలించారని, దొంగలించిన బంగారు ఆభరణాలను అమ్మడానికి ప్రయత్నం చేస్తున్న క్రమంలో సోమవారం పట్టణంలోని టవర్ సర్కిల్ ప్రాంతంలో ముఠా సభ్యురాలైన మహారాష్ట్రకు చెందిన హత్గాడే కాంతను అదుపులోకి తీసుకుని ఆమె వద్ద నుండి 31 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నామన్నారు.

ముఠా సభ్యులైన హత్గాడే గుజాన, సంజన నాడే లను త్వరలోనే పట్టుకుంటామన్నారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే డయల్ 100, స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలన్నారు. ఈ సమావేశంలో టౌన్ ఇన్స్ పెక్టర్ వేణుగోపాల్, ఎస్ఐ కిరణ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ నసీర్ ఖాన్, కానిస్టేబుల్ కిరణ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపరాష్ట్రపతి చౌదరి చరణ్ సింగ్ అవార్డ్స్ 2024ను ప్రదానం

న్యూఢిల్లీ, డిసెంబర్ 23:వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి మరియు జర్నలిజంలో అత్యుత్తమ విజయాలు సాధించినందుకు గానూ భారత ఉపరాష్ట్రపతి శ్రీ జగదీప్ ధంఖర్ ఈరోజు చౌదరి చరణ్ సింగ్ అవార్డ్స్ 2024ను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ ధంఖర్ మాట్లాడుతూ, గ్రామీణాభివృద్ధి, రైతుల సంక్షేమం మరియు సమ్మిళిత వృద్ధికి ఆయన నిర్విరామ అంకితభావాన్ని నొక్కిచెప్పిన చౌదరి చరణ్ సింగ్ యొక్క అసాధారణ వారసత్వాన్ని కొనియాడారు. "దేశంలోని అత్యుత్తమ వ్యక్తులలో చౌదరి చరణ్ సింగ్ ఒకరు. పారదర్శకత, జవాబుదారీతనం, సమగ్రత, గ్రామీణాభివృద్ధి పట్ల నిబద్ధత, రైతు పట్ల నిబద్ధత, తన అభిప్రాయాలను నిర్భయంగా వ్యక్తీకరించే వ్యక్తి, "అని ఉపరాష్ట్రపతి అన్నారు.

శ్రీ ధంఖర్ తన నాయకత్వాన్ని ప్రతిబింబిస్తూ, "చౌదరి చరణ్ సింగ్ ఉత్కృష్టత, రాజనీతిజ్ఞత, దూరదృష్టి మరియు అందరినీ కలుపుకొని పోయే అభివృద్ధి ద్వారా నిర్వచించబడ్డాడు. అతను రిపబ్లిక్ ఆఫ్ ఇండియా యొక్క అతిపెద్ద రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి అయ్యాడు, ఆపై ప్రధానమంత్రి అయ్యాడు.

తన రచనలకు గుర్తింపు లేకపోవడంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, "ఈ వ్యక్తి చేసిన గొప్ప సేవలను అంచనా వేయడంలో ప్రజలు చిన్న చూపు చూపడం హృదయాన్ని బాధిస్తుంది. అతని అద్భుతమైన లక్షణాలు, అతని లోతైన అంకితభావం మరియు గ్రామీణ భారతదేశంపై అతని జ్ఞానం ప్రపంచవ్యాప్తంగా జ్ఞానోదయం పొందిన వ్యక్తులకు ప్రతిబింబించే అంశాలు. నేల పుత్రుడు, అతను కేవలం గ్రామీణ భారతదేశాన్ని మాత్రమే కాకుండా, పట్టణ భారతదేశాన్ని కూడా మన నాగరిక తత్వానికి అనుగుణంగా దృష్టిలో ఉంచుకున్నాడు.



# సంజయ్ జాజు - క్యాంపస్ మౌలిక సదుపాయాల నిర్మాణ ప్రక్రియను సకాలంలో పూర్తి




సమాచార, ప్రసార శాఖ కార్యదర్శి . అమరావతిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మాస్ కమ్యూనికేషన్ పశ్చిమ ప్రాంత క్యాంపస్‌లో మౌలిక సదుపాయాల నిర్మాణం కోసం బిడ్డింగ్ ప్రక్రియలో చొరవ తీసుకుని పాల్గొనాల్సిందిగా సంజయ్ జాజు ఈరోజు దేశవ్యాప్తంగా మరియు ప్రత్యేకించి విదర్భ ప్రాంతానికి చెందిన కాంట్రాక్టర్లకు విజ్ఞప్తి చేశారు. శ. జాజు ఐఐఎంసి అమరావతి క్యాంపస్ నిర్మాణ స్థితిని సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్-సిపిడబ్ల్యుడి అధికారుల నుండి సమీక్షించారు మరియు మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆకాశవాణి, దూరదర్శన్, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో మరియు సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ కార్యాలయాల అధిపతులతో కూడా సమావేశం నిర్వహించారు. ఈరోజు నాగ్‌పూర్‌లో సమాచారం మరియు ప్రసారం. ఈ ప్రాంతంలోని విద్యార్థులకు మాస్ కమ్యూనికేషన్ రంగంలో ప్రపంచ స్థాయి విద్యను అందించడంలో దోహదపడే ఈ సంస్థను పూర్తి చేయడానికి టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయాలని సిపిడబ్ల్యుడి అధికారులకు ఆయన ప్రత్యేకంగా సూచనలు ఇచ్చారు.

మహారాష్ట్రలోని పశ్చిమ విదర్భ ప్రాంతంలో నెలకొని, 2012లో స్థాపించబడిన, IIMC అమరావతి మీడియా మరియు కమ్యూనికేషన్ రంగంలో ఒక అత్యున్నత సంస్థ మరియు ఇది విద్యా మంత్రిత్వ శాఖ క్రింద ఒక డీమ్డ్ విశ్వవిద్యాలయం మరియు సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని స్వయంప్రతిపత్త సంస్థ. అమరావతి జిల్లాలోని బద్నేరా పట్టణంలో దాదాపు 15 ఎకరాల స్థలంలో 90 కోట్ల రూపాయల బడ్జెట్‌తో సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖ దీనిని నిర్మిస్తోంది.

కార్యదర్శి శ. గురించి మరింత సమాచారం ఇస్తున్నప్పుడు జాజు ఈ క్యాంపస్ నిర్మాణానికి సంబంధించి CPWD వెబ్‌సైట్ etender.cpwd.gov.inలో టెండర్లను ఆహ్వానిస్తున్నామని, టెండర్లు దాఖలు చేయడానికి ఈ నెల 27 చివరి తేదీ. 2026-27 విద్యా సంవత్సరం నాటికి ఐఐఎంసి అమరావతిలో కొన్ని విద్యా సౌకర్యాల నిర్మాణం పూర్తవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కొత్త ఎడ్యుకేషన్ కాంప్లెక్స్‌లో అడ్మినిస్ట్రేటివ్ మరియు అకడమిక్ భవనాలు, విద్యార్థుల కోసం హాస్టల్‌లు, స్టాఫ్ క్వార్టర్‌లతో పాటు 200 సీట్ల సామర్థ్యంతో కూడిన ఆడిటోరియం ఉంటాయి.

ఐఐఎంసికి దేశవ్యాప్తంగా ఐదు ప్రాంతీయ కేంద్రాలు ఉన్నాయి, ఇవి ఆంగ్లం, హిందీ మరియు స్థానిక భాషలలో జర్నలిజం కోర్సులను అందిస్తాయి. ఒడిశాలోని మహారాష్ట్ర దెంకనల్‌లోని అమరావతి, మిజోరంలోని ఐజ్వాల్, జమ్మూ కాశ్మీర్‌లోని జామ్ మరియు కేరళలోని కొట్టాయం ప్రస్తుతం జర్నలిజంలో పోస్ట్-గ్రాడ్యుయేట్ కోర్సులను నిర్వహిస్తున్నాయి.

ఈ సమీక్షా సమావేశంలో ఆకాశవాణి నాగ్‌పూర్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ రమేష్ ఘర్డే, సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ చీఫ్ ఇంజనీర్-CPWDSh ప్రదీప్ దీక్షిత్, IIMC అమరావతి ప్రాంతీయ డైరెక్టర్ డాక్టర్ రాజేష్ కుష్వాహా, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సంధ్య థియేటర్ తొక్కిసలాటను బిజెపి అనుకూలంగా మార్చుకుంది

## -కాంగ్రెస్ నేత మాజీ ఎంపి విజయశాంతి

హైదరాబాద్ డిసెంబర్ 23 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); : సంధ్య థియేటర్ వద్ద జరిగిన సంఘటన దురదృష్టకరమని సినీ నటి, కాంగ్రెస్ నేత మాజీ ఎంపి విజయశాంతి తెలిపారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట సంఘటన రాజకీయంగా మారడంతో విజయశాంతి స్పందించారు. సినిమా ఇండస్ట్రీని నాశనం చేసేందుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని బిజెపి కేంద్రమంత్రులు, నేతలు ఆరోపణ చేయడం మంచిది కాదన్నారు. ఈ ఘటనను బిజెపి నేతలు తనకు అనుకూలంగా మార్చుకున్నారని దుయ్యబట్టారు. బిజెపికి చెందిన తెలుగు రాష్ట్రాల నేతల ప్రకటనల్లో ఇది కనిపిస్తుందన్నారు. సినీ పరిశ్రమకు అన్ని ప్రాంతాల ప్రజల ఆదరణ కావాలని విజయశాంతి పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సమస్యను పరిష్కరించుకునేందుకు ప్రయత్నం చేయాలన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో తొక్కిసలాట ఘటనతో పాటు సినీపరిశ్రమ, ప్రతిపక్షాల విమర్శలపై సిఎం రేవంత్ రెడ్డి ఘాటుగా స్పందించారు. నటుడు అల్లు అర్జున్ కూడా తనదైన శైలిలో స్పందించారు. రేవతి కుటుంబానికి రూ.25 కోట్ల పరిహారం ఇవ్వాలని అల్లు అర్జున్ ఇంటిపై జెఎసి నేతలు దాడి చేసిన విషయం తెలిసిందే.

# గత ప్రభుత్వంలో, త్రిపురలో కేవలం 2.5% మందికి మాత్రమే తాగునీరు అందుబాటులో ఉండేది




న్యూఢిల్లీ, డిసెంబర్ 23:కేంద్ర హోం మంత్రి మరియు సహకార మంత్రి శ్రీ అమిత్ షా ఈరోజు త్రిపురలోని ధలైలో ?668 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు మరియు శంకుస్థాపన చేశారు. శ్రీ అమిత్ షా ధలైలోని హడుక్లా పారా బ్రూ సెటిల్‌మెంట్ కాలనీ (బ్రూహా పారా)లో బ్రూ రియాంగ్ కమ్యూనిటీతో సంభాషించారు మరియు వారి ఇళ్లను కూడా సందర్శించి వారిని కలిశారు. ఈ సందర్భంగా, త్రిపుర ముఖ్యమంత్రి ప్రొఫెసర్ (డా.) మాణిక్ సాహా, కేంద్ర హోంశాఖ కార్యదర్శి, ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్ మరియు బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (బిపిఆర్ అండ్ డి) డైరెక్టర్ జనరల్ కూడా పాల్గొన్నారు.

కేంద్ర హోంమంత్రి తన ప్రసంగంలో, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో, బ్రూ రియాంగ్ కమ్యూనిటీకి చెందిన 38,000 మందికి కేంద్ర ప్రభుత్వం స్థిరనివాసం కల్పించిందని అన్నారు. దాదాపు 25 ఏళ్లుగా అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో జీవిస్తున్న బ్రూ రియాంగ్ సోదర సోదరీమణులకు నీరు, మరుగుదొడ్లు, విద్యుత్, విద్య, ఉపాధి, వైద్యం వంటి కనీస సౌకర్యాలు లేవని ఆయన అన్నారు. ఇక్కడ సుదీర్ఘకాలం పాలించిన వారు బ్రూ రియాంగ్ ప్రజల బాధను ఎన్నడూ చూడలేదని, మోడీ జీ వారి బాధలను చూశారని, అర్థం చేసుకుని, పరిష్కరించారని అన్నారు. త్రిపురలో మార్పు వచ్చి తమ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పుడు, ఆ సమయంలో కేంద్రంలో నరేంద్ర మోదీ జీ ప్రభుత్వం కూడా ఉందని శ్రీ షా పేర్కొన్నారు. అప్పట్లో చేసుకున్న ఒప్పందం వల్ల 40 వేల మందికి పునరావాసం కల్పించామని, ఉపాధి, వైద్యం, విద్య, స్వచ్ఛమైన తాగునీరు, మరుగుదొడ్లు, మహిళలకు సహకార సంఘాలు కల్పించామన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎన్నో పథకాలు రూపొందించామని, అవి ఏనాడూ అమలు కాలేదన్నారు.

1998 నుండి అధ్వాన్నమైన జీవితాన్ని గడుపుతున్న బ్రూ రియాంగ్ సోదరులు మరియు సోదరీమణుల కోసం ప్రధాని మోదీ ఒక ప్రణాళికను రూపొందించడమే కాకుండా, ?900 కోట్లతో 11 గ్రామాలకు పునరావాసం కల్పించారని శ్రీ అమిత్ షా అన్నారు. ఈ గ్రామాల్లో ప్రస్తుతం విద్యుత్, రోడ్లు, తాగునీరు, కనెక్టివిటీ, సోలార్ వీధి దీపాలు, సబ్సిడీ ధాన్యం దుకాణాలు, అంగన్‌వాడీ పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ 11 కాలనీల్లో నివసించే ప్రజలకు దేశంలోని ఇతర పౌరుల మాదిరిగానే అన్ని హక్కులు కల్పించేలా ప్రధాని మోదీ జీ హామీ ఇచ్చారు. ఈ వ్యక్తులను ఓటరు జాబితాలో చేర్చాని, వారికి ఉపాధి కల్పించేందుకు మోడీ ప్రభుత్వం వారికి రేషన్ కార్డులు, హెల్త్ కార్డులు మరియు సహకార సంఘాలను కూడా అందించిందని శ్రీ షా తెలిపారు. ఈ వ్యక్తులు ఇప్పుడు 1200 చదరపు అడుగుల ప్లాట్‌లను కలిగి ఉన్నారని, భారత ప్రభుత్వ సహాయంతో వారి ఇళ్లను నిర్మించామని ఆయన తెలిపారు.

అదనంగా, మోడీ ప్రభుత్వం వారికి 24 నెలల పాటు నెలవారీ -5000 సహాయం అందిస్తోంది.

గత ప్రభుత్వ హయాంలో కేవలం 2.5% మందికి మాత్రమే తాగునీరు అందుబాటులో ఉండేదని, నేడు 85% ఇళ్లకు కుళాయి నీరు ఉందని కేంద్ర హోం మంత్రి, సహకార మంత్రి తెలిపారు. ఇంతకు ముందు ఏ పేదవాడికీ ఉచిత రేషన్ అందలేదు, కానీ నేడు, మోడీ జీ నాయకత్వంలో, త్రిపురలో 82% మంది ప్రజలు 5 కిలోల బియ్యం ఉచితంగా పొందుతున్నారు. త్రిపురలోని 80% మంది ప్రజలకు, 5 లక్షల వరకు మొత్తం ఆరోగ్య సంరక్షణ ఖర్చులను మోదీ ప్రభుత్వం భరిస్తోందని శ్రీ షా పేర్కొన్నారు. త్రిపురలోకి పెట్టుబడులు వస్తున్నాయని, రోడ్లు నిర్మించామని, ప్రతి ఇంటికి కరెంటు, మరుగుదొడ్లు వచ్చాయని ఆయన అన్నారు. త్రిపురలో డ్రాపౌట్ నిష్పత్తి 3% కంటే తక్కువకు తగ్గింది.

మరియు నమోదు 67% నుండి 99.5% కి పెరిగింది. శ్రీ షా మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉన్నవారు అధికారంలోకి వస్తే, అది దేశం మరియు రాష్ట్ర అభివృద్ధికి దారితీస్తుందని మోడీ ప్రభుత్వం మరియు త్రిపుర ప్రభుత్వం చూపించాయి.

కంద్రంలో నరేంద్ర మోదీ జీ ప్రభుత్వం, శ్రీ బిప్లబ్ దేబ్ జీ మరియు ఇప్పుడు త్రిపురలో ప్రొఫెసర్ (డా.) మాణిక్ సాహా జీ ప్రభుత్వాలు అభివృద్ధి పనులను ముందుకు నడిపిస్తున్నాయని ఆయన ఉద్ఘాటించారు. మా త్రిపుర సుందరి యొక్క గొప్ప ఆలయ నిర్మాణం జరుగుతోంది, ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులకు అమ్మవారి దర్శనాన్ని సులభతరం చేస్తుంది.

ఈరోజు త్రిపుర శాంతియుతంగా ఉందని, హింస అంతమైందని శ్రీ అమిత్ షా అన్నారు. మోదీ ప్రభుత్వం త్రిపురలోని తిరుగుబాటు గ్రూపులతో మూడు ఒప్పందాలు, బ్రూ రియాంగ్ కమ్యూనిటీతో ఒక ఒప్పందాన్ని కుదుర్చుకోవడం ద్వారా రాష్ట్రంలో శాంతిని పునరుద్ధరించిందని ఆయన అన్నారు. మోదీ చూపిన అభివృద్ధి పథంలో నేడు త్రిపుర శాంతియుతంగా ముందుకు సాగుతోందని ఆయన పేర్కొన్నారు. అగర్తలాలో సెంట్రల్ డిటెక్టివ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ (సిడిటిఐ) సహా పలు అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర హోం మంత్రి మరియు సహకార మంత్రి ఈరోజు శంకుస్థాపన చేశారు. ఈశాన్య ప్రాంతం మరియు పొరుగు దేశాలలో భద్రతను బలోపేతం చేయడం మరియు పోలీసింగ్‌లో ఉన్నత ప్రమాణాలను నెలకొల్పడం హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ యొక్క ఈ ముఖ్యమైన చొరవ యొక్క లక్ష్యం.

# ఒక్కటైన నిస్సాన్, హోండా.. ప్రకటన చేసిన రెండు కంపెనీలు




టోక్యో, డిసెంబర్ 23: జపాన్‌కు చెందిన రెండు ప్రముఖ కంపెనీలు ఇప్పుడు ఒక్కటయ్యాయి. నిస్సాన్, హోండా కంపెనీలు జతకలిశాయి. ఈ విషయాన్ని ఆ కంపెనీలు ఇవాళ సంయుక్త ప్రకటన ద్వారా వెల్లడించాయి. ఒప్పంద పత్రాలపై సంతకాలు కూడా చేశాయి. నిస్సాన్ అలియన్స్ సభ్యుడు మిత్‌సుబిషి మోటార్స్ కూడా ఈ కలియికకు అంగీకరించింది. ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆటోమేకింగ్ కంపెనీగా ఏర్పడబోతున్నట్లు ఆ రెండు కంపెనీలు సంయుక్తంగా ప్రకటించాయి.

హోండా ప్రెసిడెంట్ తోషిహిరో మైబ్ మాట్లాడుతూ.. జాయింట్ హోల్డింగ్ కంపెనీ కింద హోండా, నిస్సాన్ తమ ఆపరేషన్స్ చేపట్టనున్నట్లు వెల్లడించారు. తొలుత హోండా కంపెనీ ఈ కొత్త మేనేజ్మెంట్‌ను లీడ్ చేయనున్నది. రెండు కంపెనీలకు చెందిన సూత్రాలు, బ్రాండ్ ఇమేజ్‌లను కాపాడుకోనున్నారు. జూన్ వరకు మరోసారి అగ్రిమెంట్‌పై ప్రకటన చేయనున్నట్లు చెప్పారు. ఆగస్టు 2026 నాటికి డీల్ పూర్తి అవుతుందన్నారు.

జపాన్‌కు చెందిన టోయోటా కంపెనీతో పాటు జర్మనీకి చెందిన ఫోక్స్‌వాగన్ కంపెనీకి .. ఇక త్వరలో కొత్త కంపెనీ పోటీ ఇవ్వనున్నది. జపాన్ కంపెనీల్లో టోయోటా లీడింగ్‌లో ఉన్నది. మాజ్డా మోటర్ కంపెనీతో టెక్నాలజీ షేర్ చేసుకుంటోంది టొయోటా. 2023లో హోండా 40 లక్షలు, నిస్సాన్ 34 లక్షల వాహనాలను ఉత్పత్తి చేసింది. మిత్‌సుబిషి మోటార్స్ కేవలం పది లక్షలు మాత్రమే ఉత్పత్తి చేసింది. హోండాతో కలిసిపోతున్నట్లు వార్తలు రాగానే.. ఒక్కసారిగా నిస్సాన్ షేర్లు దూసుకెళ్లాయి.

# సర్వ మతాల సారం ఒక్కటే

## - విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠ నవమ గురువు సద్గురు ఉమర్ అలీషా

హైద్రాబాద్ డిసెంబర్ 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ))మానవత్వంలో ఈశ్వరత్వాన్నిదర్శింపజేయు ప్రబోధనలతో సమాజంలో ఏకరూపత సాధించడానికి శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం కృషి చేస్తుందని శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం నవమ గురువు సద్గురు ఉమర్ అలీషా అన్నారు. కొంపల్లి లో జరిగిన జ్ఞాన చైతన్య సభలో ఆయన మాట్లాడుతూ, సర్వ మతాల సారం ఒకటేనని భగవంతుడు మనలోనే పరమాత్మ స్వరూపంగా శారీరక మానసిక తత్వాలతో నిండి ఉన్నారని, మానవసేవయే మాధవ సేవ అన్న నినాదమే సర్వమానవాళిలో సామరస్యం సాధిస్తుందని ఆయన అన్నారు. సర్వ మతాల లో ఉన్న సారం ఒకటేనని, తల్లిదండ్రులను పెద్దలను గౌరవించడం, ప్రకృతి ని కాపాడడం అనేది అన్ని మతాలు బోధిస్తున్నాయని ఆయన వివరించారు. సమాజంలో ప్రతి మానవుడు బ్రహ్మ విష్ణు మహేశ్వరులకు ప్రతీకగా మూడు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని ఆయన ఉద్బోధించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలుగు విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్స్ లర్, డాక్టర్ ఆవుల మంజులత మాట్లాడుతూ, విశ్వ విజ్ఞాన ఆధ్యాత్మిక పీఠం చేస్తున్న సాహితీ కార్యక్రమాలు అభినందనీయమని, వివిధ ప్రచురణాల ద్వారా విజ్ఞానాన్ని అందజేస్తున్న పీఠాన్ని ఆమె అభినందించారు. అంతకుముందు తాత్విక బాల వికాస్ చిన్నారులు ఆలపించిన కీర్తనలు నృత్య కార్యక్రమాలు సభికులను అలరింపచేశాయి. ఈ కార్యక్రమంలో జి వెంకటేష్ అప్పారావు నరసింహ సూర్యలత స్వర్ణలత శేషు కుమారి తదితరులు పాల్గొన్నారు.



న్యూఢిల్లీ, డిసెంబర్ 23:గత ఏడాదిన్నర కాలంలో దాదాపు 10 లక్షల మంది యువతకు మోదీ ప్రభుత్వం శాశ్వత ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించింది. ఎలాంటి రాజకీయ జోక్యమూ లేకుండా అభ్యర్థుల అర్హతలు, ప్రతిభ ఆధారంగా కేంద్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన నియామక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తోందని కేంద్ర మంత్రి శ్రీ కిషన్ రెడ్డి తెలిపారు. సోమవారం జరిగిన 14వ విడత రోజ్‌గార్ మేళాలో భాగంగా కొత్తగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు శ్రీ కిషన్ రెడ్డి నియామక పత్రాలు అందించారు.

చాంద్రాయణగుట్టలోని సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్)లో జరిగిన రోజ్ గార్ మేళా కార్యక్రమంలో కేంద్ర మంత్రి శ్రీ కిషన్ రెడ్డి ప్రసంగించారు. స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా వంటి పథకాల ద్వారా.. వ్యవస్థాపక నైపుణ్యాలతో యువతను సన్నద్ధం చేస్తూ ప్రైవేటు రంగంలో పెద్ద సంఖ్యలో ఉద్యోగాలను కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయాత్మక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఉద్యోగార్థులుగా ఉన్న వారిని ఉద్యోగాలిచ్చే స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దుతున్నామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలనీ, తద్వారా 2047 నాటికి 'అభివృద్ధి చెందిన భారత్'ను నిర్మించడం కోసం ప్రధాని మోదీ నిర్దేశించిన దార్శనిక లక్ష్యాల సాధనలో భాగస్వాములు కావాలనీ యువతకు ఆయన పిలుపునిచ్చారు.

రక్షణ రంగంలో భారత్ 'ఆత్మనిర్భరత'ను సాధిస్తోందనీ, అంతర్జాతీయ తయారీ నిలయంగా ఎదుగుతోందని కిషన్ రెడ్డి అన్నారు. కొన్నేళ్లుగా ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా భారత్ దిగుమతిదారు నుంచి ఎగుమతిదారుగా మారిందని తెలిపారు. 2014లో రక్షణ రంగంలో రూ. 900 కోట్ల ఎగుమతులు జరిగాయనీ.. అయితే, ఇప్పుడు మనం దాదాపు రూ. 15,000 కోట్ల ఎగుమతులు చేస్తున్నామనీ పేర్కొన్నారు. దాదాపు 75 దేశాలకు ఎగుమతి అవుతున్న మన రక్షణ ఉత్పత్తుల వల్ల ఉపాధి కూడా గణనీయంగా పెరిగిందని ఆయన అన్నారు.

డిజిటల్ ఇండియాకు పెద్ద ఎత్తున ప్రోత్సాహాన్ని ఇవ్వడం, డిజిటల్ లావాదేవీల్లో సంస్కరణలను తీసుకురావడం, ఉత్పత్తితో ముడిపెట్టిన ప్రోత్సాహకాలను ఇచ్చే పథకం (పీఎల్ఐ).. వంటివి ప్రధాన మార్పులను తీసుకువచ్చి, ఉపాధి కల్పనకు ఊతాన్నిచ్చాయని ఆయన అన్నారు.

దేశంలో 2014లో మొబైల్ తయారీ కంపెనీలు రెండే ఉండగా, ప్రస్తుతం మొబైల్ ఫోన్లలో 99 శాతం మన దేశంలో తయారవుతున్నాయని ఆయన తెలిపారు. "చైనా తరువాత ప్రపంచంలో అతి తక్కువ ధరలకు 4జీ ఇంటర్‌నెట్ సర్వీసులను అందిస్తున్న దేశం భారతదేశమే. 5జీ టెక్నాలజీ సామాన్యులకు కూడా అందుబాటులోకి వచ్చి, యువతీ యువకులకు అనేక అవకాశాలను అందిస్తోంది. ప్రస్తుతం మనం దాదాపుగా 150 దేశాలకు సెల్ ఫోన్‌లను ఎగుమతి స్థాయికి చేరుకొన్నాం, ఈ దేశాల్లో అమెరికా, యునైటెడ్ కింగ్‌డమ్, జర్మనీలు కూడా ఉన్నాయ"ని ఆయన వివరించారు. ఈ సందర్భంగా తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన 546 మంది అభ్యర్థులకు నియామక పత్రాలను పంపిణీ చేశారు. ఈ అభ్యర్థులు.. సీఆర్పీఎఫ్, ఐటీబీపీ, ఎస్ఎస్‌బీ, రైల్వేలు, తపాలా విభాగం, మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ-హైదరాబాద్, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్, ఎస్‌బీఐ, కెనరా బ్యాంకులలో వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఇదే కార్యక్రమంలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ వీడియో కాన్ఫరెన్స్ మాధ్యమం ద్వారా పాల్గొని, రోజ్‌గార్ మేళాను ఉద్దేశించి ప్రసంగించారు. దేశవ్యాప్తంగా 45 చోట్ల ఏకకాలంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విభాగాలు, సంస్థల్లో కొత్తగా ఉద్యోగ నియామకాలు పొందిన యువతీయువకులకు 71,000కు పైగా నియామక పత్రాలను ప్రధాని పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో - శ్రీ ఉదయ్ భాస్కర్ బిల్లా, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, జీ.సీ. (గ్రూప్ సెంటర్) సీఆర్‌పీఎఫ్, హైదరాబాద్; శ్రీ ఎమ్. హెచ్. ఖోబ్రగడే, కమాండెంట్, జీ.సీ., సీఆర్‌పీఎఫ్; శ్రీ ధృవ్ నారాయణ్, డిప్యూటీ కమాండెంట్, జీ.సీ., సీఆర్‌పీఎఫ్; ఇన్‌స్పెక్టర్, జి.కె. గుప్త, గ్రూప్ సెంటర్, హైదరాబాద్‌లు కూడా పాల్గొన్నారు.

# గంజాయిపై ఉక్కుపాదం.. నలుగురు అరెస్ట్

## -నలుగురు అరెస్టు
## -160 కిలోల గంజాయి, కారు స్వాధీనం
## -జిల్లా ఎస్పీ కిరణ్ ఖారే

వరంగల్, డిసెంబర్ 23:గంజాయి రవాణా పై ఉక్కు పాదం మోపుతున్నామని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖారే



తెలిపారు. సోమవారం గంజాయి రవాణా చేస్తున్న నలుగురు అంతర్ రాష్ట్ర సభ్యుల ముఠాను భూపాలపల్లి పోలీసులు అరెస్ట్ చేశారని తెలిపారు. వారి నుంచి 160 కిలోల గంజాయి, షిఫ్ట్ కారును స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

తమకు అందిన సమాచారం మేరకు రవినగర్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా ములుగు నుంచి భూపాలపల్లి వైపు వెళ్తున్న స్విఫ్ట్ కారు తనిఖీ చేయగా 75 ప్యాకెట్లలో సుమారు 160 కిలోల గంజాయి ఉన్నట్లు గుర్తించామన్నారు. కారులో ఉన్న తూర్పుగోదావరి జిల్లా మండలపేట మండలం ద్వారాపూడికి చెందిన తోట మాధవరావు, ఒడిశా రాష్ట్రం చిత్రకొండకు చెందిన భీమ్‌ప్రసాద్, ఒడిశా రాష్ట్రం తాక్రికి చెందిన సోమరుటాక్రి అర్జున్, విశాఖపట్నం సిటీ ద్వారకానగర్‌కు చెందిన మక్కువ మోసిస్‌లను అదుపులోకి తీసుకున్నామన్నారు.

ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం దారకొండ గ్రామానికి చెందిన బాబురావు వద్ద 160 కిలోల గంజాయి కొనుగోలు చేసి భూపాలపల్లి పరిసర ప్రాంతాలలో అమ్మడానికి తీసుకు వచ్చారని ఎస్పీ తెలిపారు. తాము పట్టుకున్న గంజాయి విలువ సుమారు రూ. 40 లక్షలు ఉంటుందని అంచనా వేశారు. జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. గంజాయి రవాణా చేస్తున్న నిందితులను పట్టుకోవడంలో సమర్థవంతంగా విధులు నిర్వహించిన భూపాలపల్లి డీఎస్పీ ఏ.సంపత్ రావు, సీసీఎస్ సీఐ ఎన్. వెంకటేశ్వర్లు, చిట్యాల సీఐ డి.మల్లేష్, సీసీస్ ఎస్ఐలు ఏం సాంబమూర్తి, జె. రమేష్, ఘనపురం ఎస్సై ఆర్. అశోక్ సిసిఎస్ సిబ్బంది, గణపురం పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఎస్పీ అభినందించి నగదు రివార్డులు అందజేశారు.

# ధర్మ జాగరణ ఆధ్వర్యంలో 25న దీపాలంకరణ

హైదరాబాద్ డిసెంబర్ 23 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ధర్మ జాగరణ ఆధ్వర్యంలో ఈ నెల 25న నాగోల్ బండ్లగూడ లోని సర్వే నెంబర్ 58లో దీపాలంకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు బండ్లగూడ ప్రముఖ్ శనగల సునీల్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు ధర్మ ప్రచారకులు సనాతన ధర్మాన్ని విశ్వావ్యాపితం చేయటానికి కంకణ బద్దు లైన రాధా మనోహర్ దాస్ గురుజీ ముఖ్య అతిధిగా హాజరువుతున్నట్టు అయన పేర్కొన్నారు ఈ సందర్భంగా అయన ఆ ప్రాంతంలోని ప్రతీ ఇంటికి వెళ్లి దీపాలంకరణ చేస్తారని చెప్పారు కార్యక్రమం లో హిందూ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సునీల్ శర్మ విజ్ఞప్తి చేశారు

# ఇందిరమ్మ సర్వేను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

జైనూర్, డిసెంబర్ 23:: కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలోని జైనూర్, మార్లవాయి గ్రామాలను సోమవారం ఆసిఫాబాద్ స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి సందర్శించారు. మార్లవాయిలో నూతనంగా ఏర్పాటు చేసే డిజిటల్ గ్రంథాలయం, కార్యదర్శుల శిక్షణ సెంటర్ ఏర్పాట్ల గురించి పరిశీలించారు. మార్లవాయిలో జనవరిలో జరిగే ఆదివాసుల ఆత్మ బంధువులు హేమండార్ఫ్ దంపతుల వర్ధంతికి హాజరుకావాలని, సౌకర్యాలు ఏర్పాటు చేయాలని డార్క్ యూత్ నాయకులు అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చారు. అనంతరం జైనూరులో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించి సర్వే పారదర్శకంగా చేయాలని ఆయన సూచించారు. తదితర విషయాలపై అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మార్లవాయి తాజా మాజీ సర్పంచ్ కనక ప్రతిభా వెంకటేశ్వరరావు, ఆసిఫాబాద్ డిఎల్పిఓ ఉమర్, ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, ఎంపీ ఓ మోహన్, తదితరులు పాల్గొన్నారు.



